## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్

# వెంటనే విడుదల చేయాలి







జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 3 జూలై 2025 పేజీలు : 10


# నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయ ప్రారంభం

హ్యామ్ విధానంలో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల డబుల్ రోడ్డు నిర్మాణానికి గాను గత క్యాబినెట్లో ఆమోదం

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి అడ్లూరు లక్ష్మణ్ కుమార్





## నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి

# కలిసికట్టుగా కృషి చేద్దాం

- వ్యవసాయ రంగంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి
- జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటి పూర్తికి కృషి
- ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్
- ఈనెల 14న సీఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డుల పంపిణీ: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మూసినదిపై సంగం గ్రామ బ్రిడ్జికి 45 కోట్లు మంజూరు
- 1200 కోట్లతో మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు డబల్ రోడ్లు మంజూరు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- ఏపీజీవీబీ బ్యాంక్ లో ఐఎఫ్ఎస్సి కోడ్ సమస్య వల్ల రైతుల రుణమాఫీ నిధులు వెనక్కి: విప్ బీర్ల ఐలయ్య









# పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని విద్యార్థుల ఆందోళన

**పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి స్కాలర్ షిప్,ఫీజు రియంబర్స్ మెంట్ మా హక్కు భిక్ష కాదు పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖీ**

**అనంతగిరి జూలై 2( ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖీ అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో అనంతగిరి మండల పరిధిలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికీ 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే ఈ విధంగా చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుతామని హెచ్చరించారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్ల



రూపాయలు ఖర్చు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలకు ఏ విధంగా ఖర్చు పెట్టిందని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, పి డి ఎస్ యు డివిజన్ నాయకులు ఉమేష్, రమ్య, సాహితి, సులోచన, మంజుల, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి


స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్ మెంట్
మా హక్కు భిక్ష కాదు
పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి
ఎం చందర్ రావు, పివైఎల్
జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి




**కోదాడ టౌన్ జూలై2 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు వచ్చి 18 నెలలు అవుతున్న నేటికి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం చందర్ రావు, పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి అన్నారు. బుధవారం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులోకి వచ్చే ముందు వారి మేనిఫెస్టోలో విద్యార్థులకు న్యాయం చేస్తానని చెప్పి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేస్తామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి నేటికీ 18 నెలలు గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు రావాల్సిన 7200 కోట్ల రూపాయలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించడం అంటే పేద విద్యార్థుల పట్ల ఏ విధమైన ప్రేమ ఉందో అర్థం అవుతుందని వారన్నారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ ఎత్తివేయాలని కుట్రలో భాగంగానే ఈ విధంగా చేస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. రియంబర్స్మెంట్లను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించుతామని హెచ్చరించారు. గత నెలలో అందాల పోటీలకు 200 కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్వహించాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజులు ఇవ్వలేని ప్రభుత్వం అందాల పోటీలకు ఏ విధంగా ఖర్చు పెట్టిందని ప్రశ్నించారు. విద్యార్థుల హక్కు అయినటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖీ, డివిజన్ నాయకులు ఉమేష్, పరమేష్, అలేఖ్య, సంధ్య, రమ్య, సాహితి, సులోచన, మంజుల, తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాకింగ్ కోసం వెళ్లి అనంత లోకాలకు

**విద్యుత్ షాకుతో యువకుడు మృతి**



**కోదాడ టౌన్ జూలై 2 (ప్రజా జ్యోతి ):** వాకింగ్ కోసం ఉదయాన్నే వెళ్లి ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణంలో ఉత్తం పద్మావతి నగర్ లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల వెనుక నివాసం ఉంటున్న షేక్. సల్మాన్ (23) రోజు మాదిరిగానే బుధవారం ఉదయం సైతం ఉత్తం పద్మావతి నగర్ ఎదురుగా సర్వీస్ రోడ్డు వెంబడి వాకింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పక్కనే ఉన్న ట్రాన్స్ఫారంకు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. మృతుడు పట్టణంలోని రెడీమేడ్ వస్త్ర దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నారు.ఘటన స్థలానికి చేరుకున్న పట్టణ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు

## విద్యుత్ షాక్ తో గేదె మృతి



**తుంగతుర్తి, జులై 2,(ప్రజా జ్యోతి):** మండలంలోని రావులపల్లి గ్రామానికి చెందిన బందగర్ల కృష్ణయ్య గేదె విద్యుత్ షాక్ తో బుధవారం మృతి చెందింది.పంట పొలాల్లో మేత మేస్తుండడంతో ప్రమాదవశాస్తు ట్రాన్స్ ఫార్మర్ ఎర్త్ వైర్ ను తగలడంతో అక్కడికక్కడే మరణించింది. గేదె విలువ సుమారు రూ. 50,000 వరకు ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు..

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీలు పంపిణీ..





**నడిగూడెం, జులై 02 (ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్లో బుధవారం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డైరీలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ సభ్యులు బట్టు కేవల్ పంత్ సుమారు 150 మంది పిల్లలకు డైరీలను పంపిణీ చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయాలి. అనంతరం మైత్రి ఫౌండేషన్ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

# డబ్బా కోట్లు తొలగించవద్దంటూ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన

**డబ్బా కోట్లు తొలగించి మమ్మల్ని రోడ్డు నా పడవేయవద్దు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి తమకు కేటా ఇస్తామని రాతపూర్వకంగా హామీ ఇస్తేనే ఖాళీ చేస్తాం**





**కోదాడ టౌన్, జూలై 2 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియా లో ఉన్న డబ్బా కోట్లను తొలగించి తమను రోడ్డున పడవేయ్యా వద్దు అంటూ చిరు వ్యాపారలు మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకొని కుట్టుమిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నామని ఇప్పటికిప్పుడు తమన ఖాళీ చేస్తే తాము ఎలా బతకాలని ప్రశ్నించారు. మున్సిపల్ కమిషనర్ రాతపూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామన్నారు.

# సుధా బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**సుధా బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్**







**కోదాడ టౌన్, జూలై 2 (ప్రజా జ్యోతి):** సుధా బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. బుధవారం కోదాడ శాఖ ఆవరణలో ఏర్పాటు చేసిన రుణ మేళా కార్యక్రమాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఖాతాదారుల సంక్షేమం కొరకు తక్కువ వడ్డీకి అనేక రుణ పథకాలు అందిస్తున్నామని ఓపెన్ ప్లాట్లు, అపార్ట్మెంట్లు, ఇంటి విస్తరణకు, విద్యా, వ్యాపార, గృహ బంగారం, వాహన రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఉపాధి మార్గాలను పొంది ఆర్థికంగా స్థిరపడాలన్నారు. సుధా బ్యాంక్ తక్కువ వడ్డీకే అందిస్తున్న రుణాలను కోదాడ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో సుధా బ్యాంకు కోదాడ బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు. రవికుమార్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# 'చెత్త 'ఏరుకునే బడుగుల సంక్షేమం కోసం 'నమస్తే' పథకం.





**పావలా వడ్డీ కి 5లక్షలు ఋణం,**
**60ఏళ్లు దాటినవారికి పెన్షన్**
**ఆయుష్మాన్ భారత్ కింద 5 లక్షల వరకు వైద్యానికి చేయూత**
**కమీషనర్ జి. శ్రీనివాస్**

**మిర్యాలగూడ, జూలై 02,(ప్రజాజ్యోతి):** వీధుల వెంట చెత్తను సేకరిస్తూ... పారిశుధ్యం లో స్వచ్ఛంద సేవకులుగా ఉన్న బడుగుజీవులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నమస్తే' (నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్) పథకాన్ని సద్విని యోగం చేసుకొని ఆర్థిక పరిపుష్టి సాధించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు. మున్సిపల్ పరిధిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళి కలో భాగంగా బుధవారం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో చెత్తా ఏరుకునే వారికి నమస్తే పథకంపై నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ పారిశుధ్యంలో స్వచ్ఛంద భాగస్వామ్యులుగా ఉన్న సుమారు 200 మంది చెత్త సేకరించే పేదలు నమస్తే పథకంతో లబ్ధి పొందాలని కోరారు. మున్సిపల్ పర్యావరణ ఇంజనీర్, నమస్తే నోడల్ ఆఫీసర్ శ్వేత మాట్లాడుతూ నమస్తే కింద చెత్తాఏరుకునే వారు, నిరుపయోగ కార్టన్లు, స్క్రాప్ కొనుగోలు చేసే వారు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.వారికి కేంద్ర ప్రభుత్వ నమస్తే పథకం కింద పావలా వడ్డీకి 5 లక్షల రూపాయలు ఋణ సౌకర్యం, ఆయుష్మాన్ భారత్ కింద రూ.5 లక్షల వరకు వైద్యానికిచేయూత, 60 ఏళ్లు పూర్తి చేసుకున్న వృద్ధులకు పెన్షన్ సౌకర్యం ఉంటుందని,అదేవిధంగా పిల్లలకు విద్యా సౌకర్యం ఉంటుందని ఆమె తెలిపారు. నమస్తే పథకాన్ని సవివరంగా వివరించారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని జీవితాలు బాగు చేసుకోవా లని నవజీవన్ రాష్ట్ర, జిల్లా కో ఆర్డినేటర్లు మారుతి ప్రసాద్, పి.లక్ష్మీకాంతమ్మ కోరారు. సమావేశంలో మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా సిఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజులను విడుదల చెయ్యాలి

**రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న పిడిఎస్యు నాయకులు**



**ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి):**రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.7200 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 2, 3, 4 తేదీల్లో పి.డి.ఎస్.యూ. ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా కొలనుపాకలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చారు. పి.డి.ఎస్.యూ. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్ లు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువు కొనసాగించలేని పరిస్థితిలోకి వెళ్లుతున్నారు. డిగ్రీ, పీజీ చదివిన విద్యార్థులు పై తరగతులకు వెళ్లాలంటే సర్టిఫికెట్లు ఇవ్వకుండా ప్రైవేట్ యాజమాన్యాలు పూర్తి ఫీజు వసూలు చేస్తున్నాయి. ఫీజు కట్టలేని విద్యార్థులు జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వ వైఖరిని ఖండిస్తున్నాం అన్నారు. ప్రభుత్వాలు స్కాలర్షిప్ పథకాన్ని తొలగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయాలని కుట్రలు పన్నుతున్నాయని, తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు, మహేష్, మామిడాల మధు, కోలా క్రాంతి, గడ్డం కార్తీక్, ఉదయ్, భాను చందర్, పాకాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన

**పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు**




**ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి):** పరిసరాల పరిశుభ్రత పై ప్రజల ఆరోగ్యం ముడిపడి ఉందని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు.100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం ఆలేరు పట్టణంలోని పలు వార్డులలో పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు తడి, పొడి చెత్త వేరు చేయడంపై అవగాహన, కాలువల పూడిక తొలగింపు, భువన్ సర్వే నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా: శ్రీయుత కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గారి ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ సూచన మేరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా 12వ వార్డులో తడి మరియు పొడి చెత్తను వేరు చేయాలన్న అవగాహన ప్రజలకు కల్పించనైనది. పారిశుద్ధ్య పరిరక్షణలో భాగంగా చెత్త విభజన అవసరాన్ని అధికారులు వివరించారు.అధికారులు ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వార్డ్ నంబర్లు 8, 10, 12 లో కచ్చా కాలువలలో పూడికను తొలగించే పనులు చేపట్టారు. వీటితో పాటు కొత్తగా ఇంటి నంబర్లు కేటాయించిన ఇండ్లకు భువన్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, వార్డు ఆఫీసర్లు, ఆర్పీలు, జవాన్లు మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల ప్రారంభం

**ఒకే సంవత్సరం లో టెన్త్, ఇంటర్ పూర్తి చేసుకుని అవకాశం అడ్మిషన్లకు చివరి తేదీ జూలై 11 లక్ష్య డిస్టెన్స్ అకాడెమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్**



**కోదాడ టౌన్,జూలై 2 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో క ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల 2025 ౹ 2026 విద్యా సంవత్సరం నికి అడ్మిషన్లు ప్రారంభం అని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడెమి కో ఆర్డినేటర్ అనంతుల సతీష్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానివేసిన వారు పదవ తరగతికి దరఖాస్తు చేసుకోవచ్చని, పది పాసైన వారు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం వున్నదని చెప్పారు. ఈ అవకాశం మళ్ళీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని వారు కోరారు. ఇంటర్ లో గ్రూప్స్ ఎంపీసీ ,బైపిసి, సైన్స్, ఆర్ట్స్ ఇంగ్లీషు, తెలుగు మీడియం ఉర్దూ లలో అడ్మిషన్లు పొందవచ్చును పదవ తరగతి కి రాయడం చదవడం వచ్చి పద్నాలుగు సంవత్సరాలు నిండిన వారు పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం కలదు అని అన్నారు రెగ్యులర్ టెన్త్, ఇంటర్ విద్యార్థులు మీరు పెయిల్ అయిన సబ్జెక్టులు ఓపెన్ లో రాసుకునే కలదు అడ్మిషన్లు కి చివరి తేదీ జూలై 11 వరకు ఉన్నదని వారు కోరారు అడ్మిషన్లు కి మరిన్ని వివరాలుకి లక్ష్య డిస్టెన్స్ అకాడెమి బ్రిలియంట్ స్కూల్ ప్రక్కన నయనగర్ కోదాడ సంప్రదించాల్సిన నంబర్స్ 9542107771, 7981528312 ను కోరారు.

# విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు పంపిణీ







ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ

**అనంతగిరి జులై 02( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని పాలవరం ఆవాస గ్రామమైన రంగయ్య గూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో త్రిపురవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దొంగరి లక్ష్మీ నరసయ్య విద్యార్థులకు సుమారు 20 వేల రూపాయలు విలువగల బ్యాగులను, పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాజ్యోతి స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పేద విద్యార్థులకు విద్యకు ఉపయోగపడే బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు అదేవిధంగా పాఠశాలకు గేటు ఏర్పాటు చేసిన గంటా నాగేశ్వరరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి విద్యార్థులు దాతల సహకారంతో విద్యలో నైపుణ్యతను కనబరిచిన మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామినేని సతీష్, ఉపాధ్యాయులు గోపతి ఉపేందర్, సీఆర్పి వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో జల్లి నరసింహాలుకు ఘనంగా సత్కారం



జల్లి నరసింహ సత్కరిస్తున్న కురుమ సంఘం నాయకులు

**ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా గొర్ల మరియు మేకల పెంపకదారుల జిల్లా ఉపాధ్యక్షులుగా జల్లి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం ఆలేరు కురుమ సంఘం ఆవరణలో జరిగిన సమావేశంలో కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలం అధ్యక్షతన జల్లి నరసింహులు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం గారు మాట్లాడుతూ గొర్ల మేకల పెంపకదారుల సంఘాన్ని బలోపేతం చేయడమే కాకుండా, కాపరులకు ఎదురయ్యే సమస్యలపై నిరంతరం పోరాడాల్సిన అవసరం ఉంది అని తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం నాయకులు పత్తి వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, కొన్నే మల్లేష్, బుడిగె సిద్ధులు, ఎగ్గిడి అబ్బులు, ఎమ్మె భాస్కర్, పేర బోయిన కృష్ణ యాదవ్, నంద ఐలయ్య, పాశం జంపయ్య, చిమ్మి భాను ప్రసాద్, చిన్నం శంకర్, గుండె నరసయ్య తదితరులు పాల్గొన్నారు.


## డబల్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరం!



**నడిగూడెం, జులై 2, ప్రజా జ్యోతి:** అనంతగిరి మండలం, శాంతినగర్ నుండి నడిగూడెం మండల కేంద్రం వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు గత నెల రోజులుగా ముమ్మరంగా సాగుతున్నాయి. అవసరమైన చోటా కల్వర్టులు నిర్మిస్తూ, రోడ్డు కిరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగిస్తూ, రోడ్డు కిరువైపులా మార్కింగ్ చేస్తూ నిర్మాణ పనులు సాగుతున్నాయి. పొలాలలో మట్టి తవ్వకుండా ,ఇతర ప్రాంతాల నుంచి మట్టి తెచ్చి పోయాల్సిన కాంట్రాక్టర్ ,రైతుల పొలాలలో ఆరేడు అడుగులు గోతులు పెట్టి మట్టి తవ్వుతున్నా, సంబంధిత అధికారులు పేక్షక పాత్ర వహిస్తున్నారని, నడిగూడెం రైతు బీరవెల్లి సీతారాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతుల పొలాలలో నాట్ల సీజన్లో గోతులు పెట్టడం వల్ల , పూడ్చి వేసేందుకు కష్టమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రైతులకు నష్ట పరిహారాన్ని అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## నేతాజీ యువజన మండలి నూతన కమిటీ ఎన్నిక....





**ఆత్మకూర్ ఎం జూలై 2 (ప్రజా జ్యోతి )** బుధవారం ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి మాజీ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఎన్నికలో భాగంగా యువజన మండలి అధ్యక్షులుగా దొంతరబోయిన మురళీకృష్ణ ప్రధాన కార్యదర్శిగా యాస మహేందర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... ఉపాధ్యక్షులుగా గుండేగాని కిరణ్ గడ్డం సతీష్ కార్యదర్శులుగా యాస మురళి గట్టు విశాల్ క్రీడా కార్యదర్శులుగా పోలేపాక ఉప్పలయ్య బూడిద సాయి మాద నరేష్ సంస్కృతిక కార్యదర్శులుగా బూడిద శేఖర్ మల్లం నవీన్ కోశాధికారి గా యాస సుభాష్ కోల అఖిల్ కూరెళ్ళ వినయ్ తదితర యోజన మండల సభ్యులు పాల్గొన్నారు...

## కళ్ళతో ఎంత చదివిన మేధస్సు ప్రశ్నిస్తూనే ఉంది..

**నాంపల్లి, జులై,02(ప్రజా జ్యోతి):**ఎంత కొత్త బట్టలు వేసుకున్న లోపట చిరిగిపోయిన బనీన్ నన్ను ఎక్కిరిస్తూనే ఉంది.. అంతర్మధనాన్నీ ఎందుకు బహిర్గతపరుచవనీ...కళ్ళతో ఎంత చదివిన కూడా మేధస్సు ప్రశ్నిస్తూనే ఉంది (జ్ఞానం) ఆత్మ న్యూనత లేని ఈ కాగితాల మీద లికించే విద్యార్వతలు ఎందుకనీ..?ఆలోచన ఒకటి ఆశయం ఒకటి ఆచరణ మరొకటి జీవిత ప్రయాణంలో దినదినాన్ని కోల్పోతు ముగింపు అంచులకు స్వాగతం పలుకుతూ ఈ ఉరుకుల పరుగులు ఎందుకనీ?...

# కొలనుపాక లో విద్యార్థి ఉద్యమ నేత కోలా శంకర్ 35వ వర్ధంతి

**కోలా శంకర్ కు నివాళులర్పిస్తున్న నాయకులు**

**సందర్భంగా ఘన నివాళి**

**విద్యార్థి దశ నుంచే ప్రజల సమస్యలపై పోరాడిన కోలాశంకర్ :మామిడాల భిక్షపతి, బేజాడి కుమార్**



**ఆలేరు, జులై 02(ప్రజా జ్యోతి):** ఉమ్మడి నల్గొండ జిల్లాలో విద్యార్థులను ఏకం చేసి ప్రగతిశీల మార్గంలో నడిపిన నేత కోలా శంకర్ 35వ వర్ధంతి ఆలేరు పట్టణంలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో, కొలనుపాక గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల భిక్షపతి, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు మామిడాల ప్రవీణ్ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోలా శంకర్ చదువుకునే విద్యార్థి దశలోనే విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రశ్నిస్తూ, విద్యార్థులను ఏకం చేసి అనేక ఉద్యమాలు నడిపిన కోలా శంకర్ కేవలం విద్యార్థి నాయకుడిగానే కాకుండా రైతు కూలీలు, కార్మికులు, మహిళల సమస్యలపైనా ఉద్యమాలు చేశారు. ఆయన చేస్తున్న పోరాటాలను ఓర్చుకోలేని శక్తులు అన్యాయంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ శంకరన్న మరణంతో ఉద్యమాలు ఆగవు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగుతాయి అన్నారు. ఈ దేశంలో బీజేపీ మతం పేరుతో ప్రజలను విభజించి పాలిస్తోంది. అడవుల్లో ఆదివాసులపై 'ఆపరేషన్ కగార్' పేరుతో దాడులు చేస్తూ, ఖనిజ సంపద దోచుకునే కుట్రలో భాగంగా ఎన్కౌంటర్లు జరుగుతుందని ప్రజాస్వామికవాదులు దీన్ని వ్యతిరేకించాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చినప్పటికీ ఒక్కటినీ పూర్తిగా అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని, ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల గురించి మాట ఇచ్చి నోటిఫికేషన్లు లేకుండా మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేల్కొని ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలి. లేనిపక్షంలో ఆయనకూ కేసీఆర్ గతి తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మశ్రీ సుదర్శన్, గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, పి.ఓ.డబ్ల్యూ. జిల్లా కార్యదర్శి ఆర్. సీత, బాల మల్లేష్, కొమురయ్య, మధు, తలారి వెంకటేష్, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, మారుజోడు సిద్దేశ్వర్, ఎలగందుల సిద్దులు, గడ్డం కార్తీక్, శికిలం కుమారస్వామి, శికిలం వెంకటేష్, మహేష్, సుంచు రాములు, వంగాల నరసింహారెడ్డి, ఆర్. ఉదయ్, పైసా రాందాస్, క్రాంతి, భాను, వడ్లకొండ నాగరాజు, చిరబోయిన బాలకృష్ణ, ఆకుల కృష్ణ, పాకాల నరేష్, అశోక్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్లు కనీస వేతనం 18000 రూపాయలు ఇవ్వాలి

**రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి . బెల్లంకొండ సత్యనారాయణ...**



**నడిగూడెం, జులై 02, ప్రజా జ్యోతి:** జూలై 9 వ తారీకు జరిగే గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లుకు కనీస వేతనం 18000 రూపాయలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఈరోజు ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశంలో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు బకాయి పెట్టిన వేతనాలు వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్4779 సర్కులర్ ను రద్దు చేయాలి అని , తొలగించిన గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి 4 కేటగిరిల వ్యవస్థను రద్దు చేయాలి అని అందరికీ సమాన వేతనం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఫీల్డ్ అసిస్టెంట్ మండల అధ్యక్షుడు కొరట్ల వెంకటేశ్వర్లు, నక్క పద్మావతి,రెడ్డి సులోచన, నెమ్మది సుధాకర్,ఎస్.కె మాసంబి, ఆదిలక్ష్మి,విజయ, వెంకన్న, సీతారాం రెడ్డి,వీరాంజనేయులు, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు..


## ఎల్లికట్టే గ్రామ నూతన పాల సంఘం సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే వేముల



**చిట్యాల జూలై 02(ప్రజా జ్యోతి)** ఎలికట్టే గ్రామ పాలసంఘం నూతన చైర్మన్ గా నియమితులైన గుత్తా యాదగిరి రెడ్డి,డైరెక్టర్ నియమితులైన జక్కల సత్తయ్యలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,ఎలికట్టే మాజీ సర్పంచ్ సాగర్ల యాదయ్య, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఉయ్యాల శివ కుమార్ గౌడ్, నవీన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సంఘం విజయవంతం చేయాలి

**:జిట్ట నగేష్**



**చిట్యాల జూలై 02(ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు చిట్యాల మున్సిపల్ కమిషనర్ డి శ్రీనివాసులును బుధవారం నాడు యూనియన్ బాధ్యులతో కలిసి సార్వత్రిక సమ్మె నోటీసు ను అందజేశారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు) అధ్యక్షులు ఏనుగు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రుద్రవరం నర్సింహ, నాయకులు జడల నర్సింహ,జిట్ట నరేష్, బాకీ అండాలు,పులిగిళ్ల పద్మ,జనపాల జ్యోతి, శోభ,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తోటిలారీడ్రైవర్ కి ఆర్థికసహాయం అందచేసిన లారీడ్రైవర్లు



**ఆత్మకూర్ ఎం జూలై 2(ప్రజా జ్యోతి)** గత కొన్ని నెలల క్రితం రోడ్డుప్రమాదంలో తీవ్రగాయాలపాలై కాలు విరిగిపోవడంతో ప్రస్తుతం ఇంటికి పరిమితమై ఇబ్బందులుపడుతున్న ఆత్మకూరుఎం మండలకేంద్రానికి చెందిన తోటిడ్రైవర్ గట్టుఅశోక్ కి ఆయనతోటి లారీడ్రైవర్ లు రూపాయలు 32,500 ఆర్థికసహాయం చేశారు.. ఈకార్యక్రమంలో పలువురు లారీడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి



**చిట్యాల జూలై 02 (ప్రజా జ్యోతి)** చిట్యాల మండల పరిధిలోని జాతీయ రహదారి 65 పై కారు ఢీకొన్న ఘటనలో అస్సాం రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతిచెందడం జరిగింది. ఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం వెలిమినేడు పరిధిలోని హిండిస్ కంపెనీలో సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న జింటు దత్త రోడ్డు వెంట నడుచుకుంటూ వెళుతుండగా రహదారి పక్కన ఉన్న మద్రాస్ ఫిల్టర్ కాఫీ వద్ద నార్కట్ పల్లి వైపు నుండి హైదరాబాద్ వైపు వెళు తున్న -7988 నంబర్ గల కారు డ్రైవరు తన కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుచుపుకుంటూ వచ్చి రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తున్న మృతున్ని ఢీకొట్టగా మృతుని తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతిచెందడం జరిగిందని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతుని సోదరుడు దత్తు జింటూ తండ్రి పరమేశ్వరర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

# పరిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ డి శ్రీను



**చిట్యాల జూలై 02(ప్రజా జ్యోతి)** వంద రోజుల ప్రణాళికలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ లో 4,7 వార్డులలో జరుగుచున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ డి శ్రీను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు అనంతరం మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైనందున మురుగు కాలువల వెంట ఉన్న గడ్డి,పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. నీటి నీలువలు ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్,పైరిత్రిను స్ప్రే చేయవలసిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్ జవాన్ నరసింహ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించాలి

**ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ సందెల శ్రీనివాస్**



**భూదాన్ పోచంపల్లి, జులై 02 (ప్రజాజ్యోతి)** ఈనెల జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ జన్మదిన వేడుకలు అలాగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ సందెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండలంలోని గౌస్కొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి కొండల్ మాదిగ సమక్షంలో అనుబంధ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సందెల శ్రీనివాస్ మాదిగ హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాముకుంట్ల బసవయ్య వంగూరి స్వామి వంగూరి అనిల్ కందుకూరి పరమేష్ కిషన్ నాగరాజు రమేష్ స్వామి సుధాకర్ సురేష్ మహేష్ మధు భాస్కర్ లోకేష్ స్వామి లింగస్వామి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతింటి కల సాకారం



**హాలియా,జూలై2(ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదోడి సొంతింటి కల సాకారం అవుతుందని మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 7 8 9 వార్డులలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించడంతోపాటు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్రూమ్ ఇళ్ల పేరుతో కాలయాపన చేసి ఒక్క ఇల్లు ఇవ్వకుండా పేద ప్రజలను మోసం చేసిందని విమర్శించారు .కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు 5 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.మొదటి విడత మంజూరైన ఇళ్లకు నాయకులు ముగ్గులు పోస్తున్నారు.ఇండ్లు మంజూరైన వారు దశాబ్దాల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,పిల్లి ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,తక్కెళ్ళపల్లి సైదులు,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ చేరుపల్లి ముత్యాలు,మార్కెట్ డైరెక్టర్ గొర్ల ఈదయ్య, నకిరే కంటి సైదులు మాదిగ,వార్డు ఆఫీసర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులు అందజేత



**చిట్యాల జూలై 02(ప్రజా జ్యోతి)** చిట్యాల పట్టణానికి చెందిన కూనూరు నర్సింహకు గాయాలతో ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బెల్లి సత్తయ్య సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో బుధవారం నాడు సత్యసాయి మండల సభ్యులు నిత్యావసర సరుకులను బెల్లి సత్తయ్య తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో మేడిశెట్టి ఝాన్సీ, చందా నాగలక్ష్మి,చందా వెంకటేశ్వర్లు,శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు

## మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కు ఘన స్వాగతం పలికిన చిట్యాల కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల జులై 02 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లా ఇంచార్జి ఎస్సీ ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి చిట్యాల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి పై జరిగే సమీక్ష సమావేశానికి వెళు న్న సందర్భంగా చిట్యాల పట్టణంలో శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపూరి కృష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, నాయకులు పల్లపు బుద్ధుడు,కోనేటి కృష్ణ,కుక్కల మోహన్,ఏర్పుల పరమేష్,పోకల అశోక్,బొబ్బలి రాంరెడ్డి,పాల శివ,దేశపాక రాజేష్, జిట్టా చంద్రకాంత్,కొసనం అశోక్,ఇమ్రాన్,ఎడ్ల మహాలింగం,మధు,సల్లరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

**సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు**



**భూదాన్ పోచంపల్లి, జులై 02 (ప్రజాజ్యోతి)** ఈనెల 9వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. బుధవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని ఇంద్రియాల గ్రామంలో కార్మికులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు శేఖర్ పద్మ మంజుల సత్తయ్య వెంకటమ్మ యాదమ్మ అగమ్మ వసంత పెంటమ్మ పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దాం

వ్యవసాయ రంగంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి
జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటి పూర్తికి కృషి
ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్
ఈనెల 14న సీఎం చేతుల మీదుగా నూతన రేషన్ కార్డుల పంపిణీ: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
మూసినదిపై సంగం గ్రామ బ్రిడ్జికి 45 కోట్లు మంజూరు
1200 కోట్లతో మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు డబల్ రోడ్లు మంజూరు: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
ఏపీజీవీబీ బ్యాంక్ లో ఐఎఫ్ఎస్సి కోడ్ సమస్య వల్ల రైతుల రుణమాఫీ నిధులు వెనక్కి: విప్ బీర్ల ఐలయ్య
శివన్నగూడెం, ఇతర పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
సంక్షేమ పథకాలపై ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్





**నల్లగొండ, జూలై 02 (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** ఉమ్మడి నల్లగొండ జిల్లాను సమగ్ర అభివృద్ధి కోసం అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా సమీక్ష సమావేశం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి జిల్లాల మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు కలెక్టర్లు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, తేజస్ నందలాల్ పవర్, హనుమంతరావులు పలు సంక్షేమ పథకాలు, ఇతర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకుంటూ అన్ని రంగాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. దీనికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నదన్నారు ప్రతిరోజు రైతులకు సంబంధించిన అంశాలపై మండల స్థాయి అధికారులతో జిల్లా అధికారులు సమన్వయం చేస్తూ రైతు భరోసా ఎరువులు రైతు భీమా విత్తనాల పంపిణీ వంటి విషయాలను సమీక్షించాలన్నారు. జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు అన్నింటిని పూర్తి చేయడానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి అవసరమైతే 15 రోజులకు ఒకసారి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని వివరించారు. రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా తుంగతుర్తి నియోజకవర్గంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. అధికారులంతా ఈనెల 13 వరకు రేషన్ కార్డుల దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ తో పాటు ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. కొన్ని ప్రాజెక్టుల కోసం స్థానిక ఎమ్మెల్యేలు భూసేకరణకు కృషి చేయాలని సూచించారు. అధికారులు సంక్షేమ పథకాల ఎంపికలో అవినీతికి ఆస్కారం లేకుండా చూడాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోరారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆర్ అండ్ బి శాఖ ద్వారా నల్గొండ జిల్లాకు ఎక్కువ నిధులు తెచ్చినట్లు తెలిపారు. మూసీ నదిపై సంగం గ్రామం వద్ద బ్రిడ్జి కోసం 45 కోట్ల రూపాయలు మంజూరు ఇచ్చినట్లు వివరించారు. 1200 కోట్ల రూపాయలతో అన్ని జిల్లా కేంద్రాల నుండి మండల కేంద్రాలకు హామ్ పథకం ద్వారా డబల్ రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. జిల్లా ఇన్చార్జి మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎక్కువ సమయం నల్లగొండకు కేటాయించాలన్నారు. ప్రాథమిక వైద్యం విద్య ప్రభుత్వానికి అతి ముఖ్యమైనవని ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఎస్డిఎఫ్ నిధుల కింద ప్రతి ఎమ్మెల్యేకు ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఎందుకు టోకెన్లు రైస్ చేయాలని ఎమ్మెల్యేలను కోరారు. నల్లగొండ కలెక్టరేట్ భవనంలో అదనంగా చేపట్టిన బ్లాక్ ను ఎనిమిది నెలల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రాచకాలువలో పూర్తిగా గుర్రపు డెక్క నిండిపోయిందని దీనిని తొలగించాలని, కాలువ నిర్వహణకు చర్యలు చేపట్టాలని భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి సమావేశంలో ప్రస్తావించారు. చిత్రియాల రాములూరిబండ లిఫ్ట్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు రఘువీర్ రెడ్డి వివరించారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ కాళేశ్వరం 15వ ప్యాకేజీ లో 8 కిలోమీటర్ల కాలువ తవ్వితే మరో 20 చెరువులకు తాగునీరు అందుతుందన్నారు. ఏపీజీవీబీ బ్యాంకు టీజీబీగా మార్పు చెందిన సమయంలో ఐఎఫ్ఎస్సి కోడ్ సమస్య వచ్చి రైతులకు మాఫీ జరగలేదని, నిధులు వాపసు వెళ్లారని సమావేశంలో ప్రస్తావించారు. ప్రభుత్వంతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. బస్వాపూర్ పునరావాస కేంద్రానికి నిధులు ఇవ్వాలని భోనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి త్వరగా నిధులు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు అన్నింటిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం పరిధిలోని శివన్నగూడెం ప్రాజెక్టు తో పాటు ఇతర పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని వెంటనే పూర్తి చేయాలని కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత తీవ్రంగా ఉందని దానిని పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే బేస్మెంట్ వరకు నిర్మాణం చేసుకున్న లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రులు విద్యాసంస్థలలో వసూలు చేస్తున్న ఫీజుల ను నియంత్రించాలని ఎమ్మెల్సీ సత్యం కోరారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పెళ్లిపాకల ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని కోరారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంల, ఐటి పాముల ప్రాజెక్టుల భూసేకరణకు నిధులు మంజూరు చేయాలని, పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాల్వల కు శంకుస్థాపన చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రెవెన్యూ ఆదరణ కలెక్టర్ జె శ్రీనివాస్, సబ్ కలెక్టర్ అమిత్, ఉమ్మడి జిల్లాల అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుని మర్యాదపూర్వం గా కలిసిన గుండాల నరేష్



**చిట్యాల జూలై 02(ప్రజా జ్యోతి)** తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన సుప్రీంకోర్టు న్యాయవాది మాజీ ఎమ్మెల్సీ ఎం రామచంద్రరావును బుధవారం నాడు హైకోర్టులో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన చిట్యాల బిజెపి పట్టణాధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ కౌన్సిల్ చైర్మన్ నర్సింహారెడ్డి,బార్ కౌన్సిల్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి,సునీల్ గౌడ్ గోకుల రమణారావు న్యాయవాదులు మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

ఎంపీడీవో కు సమ్మె నోటీసు ఇచ్చిన పంచాయతీ కార్మికులు




**సంస్థాన్ నారాయణపురం, జూలై 02, (ప్రజాజ్యోతి) :** ఈ నెల 9న దేశవ్యాప్తంగా జరగనున్న కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీడీవో కు గ్రామ పంచాయతీ కార్మికులు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ పని గంటల విధానాన్ని పెంచారన్నారు. కార్పొరేట్ సంస్థలకు బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేసి కార్మికులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్మికుల హక్కుల కోసం, సరైన పనికి సరైన వేతనం ఇవ్వాలని, కార్మికుల చట్టాలను సాధించడం కోసం చేపట్టిన ఈ సమ్మెను జయప్రదం చేయాలని దోనూరు నర్సిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్యాల చంద్రకాంత్, రేవనపల్లి వీరస్వామి, మెగావత్ బద్దు, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ రామంతపుర్ శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో శ్రీ వాసుదేవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారద రాజేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో సులోచన మహిళా బృందం సహకారము తో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప దీప నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించిమాట్లాడుతూ

# నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయ ప్రారంభం





**హ్యామ్ విధానంలో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల డబుల్ రోడ్డు నిర్మాణానికి గాను గత క్యాబినెట్లో ఆమోదం**

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్**

**నల్గొండ జులై 02(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు 12000 కోట్ల రూపాయలతో హ్యామ్ విధానంలో డబుల్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ రహదారి పనులకు ఆగస్టు మొదటి వారంలో టెండర్లను పిలువనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం మంత్రి ఉమ్మడి నల్గొండ జిల్లా సమీక్ష అనంతరం 6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయాన్ని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ హ్యామ్ విధానంలో మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాల డబుల్ రోడ్డు నిర్మాణానికి గాను గత క్యాబినెట్లో ఆమోదం పొందడం జరిగిందని, ఇందులో భాగంగా కాంట్రాక్టర్ 40%, బ్యాంకు ద్వారా 60 శాతం రుణం తీసుకుని రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈ విషయంపై గురువారం ఎర్రమంజిల్ లోని ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నామని, ముందుగా 10 ప్యాకేజీలకు సంబంధించి 3000 కోట్ల రూపాయలతో పనులకు టెండర్లు పిలువనున్నామని, మొదటి దశలో 5190 కోట్లతో, రెండవ దశలో 7000 కోట్లతో పనులు చేపట్టనున్నామని తెలిపారు. హ్యామ్ విధానం 7 రాష్ట్రాల్లో అమల్లో ఉందని, మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ ద్వారా కూడా 15 వేల కోట్ల రూపాయలతో, మొత్తం 29 వేల కోట్ల రూపాయలతో హ్యామ్ రోడ్లు నిర్మించనున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి శాఖలో ఖాళీగా ఉన్న 150 ఏఈఈల నియామకానికి టీజిఎస్ఎస్సీకి నివేదించినట్లు చెప్పారు. నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి ద్వారా 12000 కోట్ల రూపాయల పైనే నిధులు ఇవ్వడం జరిగిందని, రహదారులపై ఏ ఒక్క ప్రమాదం జరగకుండా అరికట్టాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ ల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో విద్య , ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైతుల సంక్షేమతో పాటు జిల్లా అభివృద్ధి చర్యలు తీసుకుంటామని, సంక్షేమంలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రాబోయే రోజుల్లో వారి కాళ్లపై వారు నిలబడే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అండ్ బి ఎస్ ఈ వెంకటేశ్వర రావు ఈ ఈ లు,డి ఈ లు, అసిస్టెంట్ ఇంజనీర్లు ,తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నేరేడుచర్ల జులై 2 (ప్రజా జ్యోతి)** నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మేడారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా కృష్ణారావు,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు,మాజీ నీటి సంఘం చైర్మన్ పారేపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా లబ్ధి దారులైనటువంటి పల్లా అనిల్ తండ్రి అంజయ్య రెండు చెక్కులు కలిపి 64,500 మరియు వనం నాగయ్య తండ్రి హనుమంతు 30,000 రూపాయల చెక్కును అందజేశారు అనంతరం నేరేడుచర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు మాట్లాడుతూ నేరేడుచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీటిపారుదల శాఖ ఆహార పౌర సరపరాల శాఖ మంత్రి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కులను అతి త్వరగా లబ్ధిదారులకు అందజేశారని కొడియాడారు .అదే విధంగా దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఇంతవరకు ప్రవేశపెట్టని సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదవాడి కుటుంబంలో ఆనందాన్ని వెలిగేలా కృషి చేశారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వారు అధికారంలో ఉన్న ఏ రాష్ట్రాలలో కూడా ఇంతవరకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టకుండా ఈరోజు కేంద్ర గవర్నమెంట్ ఇస్తుందని చెప్పుకోవడానికి బిజెపి నాయకులకు ,టిఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని ఎద్దేవా చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదనల మేరకు కేంద్ర ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టు ప్రపోజల్ను వెనకకు తీసుకుందని అది కాంగ్రెస్ పార్టీకీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు.ఇట్టి కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ మామిడి వెంకటేశ్వర్లు,ఎస్సీ సెల్ నాయకులు గొట్టేముక్కుల ముక్కంటి,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సంకబుడ్డి సురేష్,పల్లా అంజయ్య,మామిడి నరసయ్య,మండలి సైదులు,సోము జాను,పగిడి శ్రీనివాస్ ,పేరబోయిన శ్రీనివాస్,మామిడి గంగయ్య, మీసాల రాములు,కటికోల వెంకన్న, శనగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి

: ఏసీపీ





**చౌటుప్పల్, జులై 2 ( ప్రజా జ్యోతి ) :** ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా పనిచేసిన యాదవ రెడ్డి పదవి విరమణ పొందారు. బుధవారం చౌటుప్పల్ లోని ఓ ఫంక్షన్ హాల్లో వారికి పోలీస్ లు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. యాదవ రెడ్డి పోలీస్ శాఖకు అందించిన సేవలను ఏసీపీ కొనియాడారు. అనంతరం పదవి విరమణ పొందుతున్న యాదవ రెడ్డి కి పూలమాలవేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐలు మన్మధ కుమార్, రాములు,చౌటుప్పల్ ఎస్సైలు యాదగిరి, నర్సిరెడ్డి రామన్నపేట ఎస్సై మల్లయ్య, నారాయణపురం ఎస్సై జగన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ రఘునందన్ రావుకు డాక్టర్ శివప్రసాద్ పరామర్శ



**చౌటుప్పల్, జులై 2 ( ప్రజా జ్యోతి )** సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను తెలంగాణ హెూమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చినుకని శివ ప్రసాద్ బుధవారం పరామర్శించారు. రఘునందన్ రావు తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రఘునందన్ రావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ హెూమియోపతి మందులను అందజేశారు. డాక్టర్ చినుకని శివప్రసాద్ తో తోకల శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.

# భూ తగాదాలతో తండ్రిని హతమార్చిన తనయుడు....



**మోతె జూలై 2(ప్రజాజ్యోతి):** కానీ పెంచి తన కొడుకుని ప్రయోజకుడ్ని చేసి ఆపదలో అండగా ఉంటూ తన కొడుకే ప్రాణంగా చూసుకుంటున్న తండ్రి ని కడుపున పుట్టిన కొడుకు తన భూ తగాజాల విషయంలో తండ్రిని హతమార్చి గొడ్డలితో నరికి చంపిన సంఘటన సూర్యపేట జిల్లా మోతె మండల పరిధిలోని విభలాపురం గ్రామానికి ఆవాస గ్రామమైన నాగయ్య గూడెంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామస్తులు ఎస్సై యాదవ్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం విభలాపురం ఆవాస గ్రామమైన నాగయ్య గూడెం చెందిన నిమ్మరబోయిన వెంకన్న అలియాస్ పొట్టి( 60 )తనకు ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు.తన పేరు మీద నాలుగు ఎకరాలు 29 కుంటల వ్యవసాయ భూమి కలదు సుమారు గత నాలుగు సంవత్సరాల క్రితం తన పేరు మీద ఉన్న భూమిని బిడ్డ 29 గుంటలు తనకు ఎగర మిగతా భూమి ఇద్దరు పంపగలరు. చేసే విధంగా పెద్ద మనుషులు సమక్షంలో ఒప్పంద పత్రాలు రాసుకున్నారు. గత నెల 28 బిడ్డతో పాటు విభలాపురం గ్రామానికి చెందిన మైనంపాటి రంగారెడ్డికి ఎకరం మోతె సబ్ రిజిస్టర్ లో రిజిస్ట్రేషన్ చేశారు. ఈ విషయమై మృతుని కొడుకు గంగయ్య సబ్ రిజిస్టార్ ని అడగగా నిమ్మరబోయిన వెంకన్న తనకు ఒక కూతురు కొడుకు మాత్రమే ఉన్నారని చెప్పి రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. మిగిలిన భూమి తనపై చేయాలని పెద్ద మనుషుల ద్వారా అడిగితే ఈ నెల ఒకటి చేస్తామని చెప్పి చేయకపోవడంతో పాటు ఇరువురు మధ్యన ఘర్షణ జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయమే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకున్న సంఘటన ఉన్నవి బుధవారం మోతే మండల కేంద్రానికి పనులపై వచ్చి మామిళ్ళ గూడెం నుంచి టీవీఎస్ పై వెళుతుండగా దారి వెంబడి కాపు కాచి ఉన్న కొడుకు గంగయ్య విభలాపురం శివారులో వెంబడించి తన వెంట ఉన్న గొడ్డలితో వెనకాల తలపై వెయిట్ వేసి గాయాల పాలైన తండ్రి వెంకన్న వదిలి కొడుకు గంగయ్య పరారయ్యాడు.స్థానికులు పోలీసులకు సమాచారం అందజేయడంతో సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు 108 వాహనంలో సూర్యాపేటకు తరలించి ఉండగా చికిత్స పొందు మృతి చెందాడు.ఇద్దరు కుమారులు కూతురు ఉన్నారు.మునగాల సీఏ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# స్థానిక ఎన్నికలపై వీడియో కాన్ఫరెన్స్...



**నిడమనూరు, జూలై 02(ప్రజాజ్యోతి):** స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు రిటర్నింగ్,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. స్థానిక సంస్థలకు రిటర్నింగ్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల వ్యవహరించే తహశీల్దార్ లు, రెవిన్యూ అధికారులకు నిడమనూరు తహశీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైయ్యారు. మండల స్థాయిలో బూత్ లెవెల్ అధికారులకు స్థానిక ఎన్నికల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆదేశించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. నిడమనూరు తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ కు నిడమనూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, తిరుమలగిరి (సాగర్ )అనిల్, పెద్దవూర శ్రీనివాసులు, త్రిపురారం తహశీల్దార్ ప్రమీల లు హాజరైయ్యారు. –నేడు నిడమనూరు ఆదర్శ పాఠశాలలో బిఎల్వోలకు శిక్షణః జూలై 3న బూత లెవల్ అధికారులకు స్థానిక సంస్థల ఎన్నికలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వనున్నారు. బూత్ లెవెల్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని నిడమనూరు ఆదర్శ పాఠశాలలో నిర్వహించనున్నారు. స్థానిక ఎన్నికలపై ఓటర్ నమోదు వంటి అంశాలపై బూతు లెవల్ అధికారులకు అవగాహన కల్పించనున్నారు.

# పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలంటూ తహసిల్దార్ కు వినతి




**దామరచర్ల,జూలై 02,( ప్రజాజ్యోతి ):–** ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండలకమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న పేద మధ్యతరగ తి కుటుంబాల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని విద్యార్థులు విద్యార్థినిలు వస్తుంటే అనేక సమస్యలతో ఈ విద్యా సంవత్సరం వారికి స్వాగతం పలుకుతుందని అన్నారు. దామరచర్ల మండలంలోను అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలలో సరిపడా బాత్రూం సౌకర్యం కల్పించాలని వాటర్ సౌకర్యం ఆటవస్తులు అందించాలని అన్నారు విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటూ ఉన్నారు ఇలాంటి సమస్యలు ప్రభుత్వ పాఠశాలలో కూరుకపోతే పేద మధ్యతరగతి విద్యార్థులు ఏరకంగా చదువుకుంటారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో దామరచర్ల మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అజయ్, విష్ణు, సాగర్, నాగ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి



**గరిడేపల్లి,జూలై 02(ప్రజా జ్యోతి):** విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల గుండెబోయిన అచ్చమ్మ (60) తన కుమారుడు వీరయ్య వద్ద ఉంటూ కుమారుడు,కోడలు పనికి వెళ్తే వారి పిల్లల ఆలనా పాలనా చూసుకుంటుందని, గత రెండు రోజులుగా వాన ముసురు పెడుతుండడం,అదే విధంగా సర్వీస్ వైర్ ద్యమేజీ నీ గమనించని ఆమె బుధవారం సాయంత్రం సుమారు 6:30 ప్రాంతంలో తన ఇంటి ముందు ఉన్న ఇనుప కడ్డీలను ముట్టుకోవ దంతో వాటికి షాక్ వచ్చి అక్కడికక్కడే మృతి చెందింది. కాగా మృతురాలికి ఒక కుమారుడు,ఇద్దరు కూతుర్లు కలరు.

## వినతి పత్రం అందేజేత.



**నాగారం జూలై 2 ప్రజా జ్యోతి.** నాగారం మండల పరిధిలోని పేర బోయిన గూడెం గ్రామ సమీపంలో నడుస్తున్న జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ దారిని మళ్లించాలని బుధవారం పేరబోయిన గూడెం గ్రామస్తులు డిప్యూటీ తాహసిల్దార్ షాహిని బేగం కి మరియు ఎస్ఐ ఐలయ్య లకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగారం జాజిరెడ్డిగూడెం ఇసుక రిచ్ లకు సంబంధించిన ట్రాక్టర్లు ఒకేదారి గుండా వెళుతున్న దున అత్యవసర పరిస్థితుల్లో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆరోపించారు. జాజిరెడ్డిగూడెం ఇసుక రీచ్ కి ప్రత్యేకమైన దారి ఉన్నప్పటికీ అక్కడి అధికారులు దానిని ఉపయోగించుకోకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గ్రామం నుండి పిల్లలను పాఠశాలకు పంపించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ధర్నాలు రాస్తా రోకో లు నిర్వహిస్తామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గండమల్ల బిక్షం పేరబోయిన ఉప్పలయ్య దొడ్డి రాములు వెంకన్న లింగయ్య సోమయ్య సైదులు తదితరులు ఉన్నారు

## బంగారు బోనంతో బల్కంపేటకు ఊరేగింపు

**సికింద్రాబాద్ :** ఆషాడ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సప్తమాతృకల-సప్త బంగారు బోనం సమర్పణలో భాగంగా భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ అధ్యక్షుడు గోపిశెట్టి రాఘవేందర్ ఆధ్వర్యంలో హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న దేవాలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వివిధ కళాకారుల నృత్యాల నడుమ భాజా భజంత్రీల తో జోగిని నిషా క్రాంతి. నృత్యాల తో బల్కంపేట రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయానికి మూడవ బంగారు బోనంతో పాటు పట్టు వస్త్రాలు. ఓడిబియ్యంతో బయలుదేరారు.

# ఆకట్టుకున్న వంద అడుగుల జాతీయ వార్షికోత్సవ వేడుకలు





**కోదాడ టౌన్, జూలై 2 (ప్రజా జ్యోతి):** కోదాడలో 100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు జే. ఎస్. సెంగార్, రాష్ట్ర అధ్యక్షుడు ఉజ్జిని రవీందర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండా మధుసూదన్ రావు అన్నారు. కోదాడ పట్టణంలో 100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం నిర్వహించిన మాట్లాడుతూ మాజీ సైనికులతో ఏర్పడిన మొట్టమొదటి జాతీయ జెండా రాష్ట్రంలో ఇదేనని వారు తెలిపారు. దేశభక్తి పెంపొందించేలా జాతీయ జెండా ఏర్పాటుకు కోదాడ వాసులు ఆర్థిక సాయం చేయడం వారి దేశభక్తికి నిదర్శనం అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి ఎన్ సీ సీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి నృత్యాలతో కవాతులు చేస్తూ అలరించారు. అంతకుముందు కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. గోపయ్య విగ్రహం వద్ద నుంచి వంద అడుగుల జాతీయ జెండా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ రామారావు, జనరల్ సెక్రటరీ ఉపేందర్, ట్రెజరర్ వెంకన్న, పురపాలక మాజీ చైర్ పర్సన్ ప్రమీల, రమేష్, ఎన్సిసి ప్రవలిక, ప్రగతి నాగేశ్వరావు, ఎంఈఓ సలీం షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్టు

**కూకట్పల్లి :** కూకట్పల్లి బోరబండకు చెందిన రౌడీషీటర్ సయ్యద్ షాహిద్(26) హత్యకేసులో ముగ్గురు నిందితులను కూకట్పల్లి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. షాహిద్ను హత్యచేసి తాను కూడా రౌడీ కావాలనే ఉద్దేశ్యంతో అతని స్నేహితులు ఎండి. సాజిద్(24), ఎండి. సమీర్ ఖాన్(25), వై. హనాక్ అలియాస్ మున్నా(25) కలిసి గత కొన్ని రోజులుగా పథకం రచించారు. గత నెల 29న పవన్ అనే స్నేహితుడి బర్త్ డే వేడుకు హాజరై, పథకం ప్రకారం ప్రకాశ్నగర్లోని ఓ నిర్మానుష్య ప్రాంతంలో మద్యం సేవించిన తర్వాత షాహిద్ను బీర్ బాటిల్తో పొడిచి, బండ రాయితో తలపై బాది చంపారు. అనంతరం ఘటన స్థలంలో నుంచి పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కేసు ఛేదనలో నైపుణ్యం చూపిన పోలీసు సిబ్బందిని డీసీపీ అభినందించారు.

## బిఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా సంపత్ కుమార్

**జగిత్యాల :** బిఎస్పీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గా బొల్లంపెల్లి సంపత్ కుమార్ ను నియమిస్తూ బిఎస్పీ జోనల్ కో ఆర్డినేటర్, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ కల్లే పెల్లి రాజేందర్ ప్రకటన జారీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్, సెంట్రల్ కోఆర్డినేటర్ అండ్ స్టేట్ కోఆర్డినేటర్ నిశాని రామచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకన్న ఆదేశానుసారం బుధవారం బిఎస్పీ జోనల్ కో ఆర్డినేటర్, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ కల్లే పెల్లి రాజేందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ నా మీద ఉన్న నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవిని నాకు అప్పగించి నందుకు వారి మాటను తప్పకుండా పాటిస్తూ వారికి నా హృదయపూర్వక జై భీమ్ లు తెలియజేస్తున్నాను. రాబోయే స్థానిక ఎలక్షన్లకు మున్సిపల్ ఎలక్షన్లకు గెలుపు దిశగా కృషిచేస్తానని సంపత్ కుమార్ పేర్కొన్నారు.

## సీనియర్ సిటీజేన్లకు ప్రభుత్వం అండ..

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**జగిత్యాల :** సీనియర్ సిటీజేన్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అండగా ఉన్నదని ,వారి సమస్యల పరిష్కారానికి తాను ఎళ్ళవేళలా తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పొన్నాల గార్డెన్స్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి,జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు డే కేర్ నిర్వహణ బాధ్యత ను అసోసియేషన్ కే అప్పగించాలని మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కు,కలెక్టర్ కు సిఫార్సు చేయాలని,.జిల్లా కేంద్రంలో వయో వృద్ధుల వేధింపుల నివారణకు అవగాహన సదస్సు ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లో నిర్వహించాలని ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను ఆహ్వానించాలని ఎమ్మెల్యే ను కోరారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు..జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు,కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, బత్తుల శంకర్,నాయిని సంజీవ రావు, ఎం.డి.ఇక్బాల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కరుణ,విజయ లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ నుంచి స్వగ్రామానికి మృతదేహం

**జగిత్యాల :** జిల్లా కేంద్రానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) ఉపాధి నిమిత్తం ఇజ్రాయిల్ గల్ఫ్ దేశానికి వెళ్లాడు. విధులు నిర్వర్తిసుండగా గత జూన్ నెల గుండెపోటుతో మరణించాడు. మృతదేహం జగిత్యాల పట్టణానికి తరలించదానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్ఆర్ఐ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ తీవ్ర ప్రయత్నాలు చేసి కుటుంబ సభ్యులకు రవీందర్ గౌడ్ మృతి దేహం అప్పగించారు.జగిత్యాల తాజా మాజీ చైర్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దగ్గరుండి సంబంధిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి తో మాట్లాడి ఏర్ కార్గో వద్ద రవీందర్ శవపేటిక స్వగృహం కు పంపించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కాగా మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, ఒక్క కూతురు, కొడుకు ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అంతిమ యాత్రలో మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బాలకార్మికుడికి విముక్తి... యజమానిపై కేసు నమోదు



**మిర్యాలగూడ,జూలై 02,( ప్రజాజ్యోతి ):-** మిర్యాలగూడ మండలం కొత్తపేట తండాకు చెందిన ధనావత్ బాలునాయక్ బాల కార్మికుడిని పనిలో పెట్టుకుని బాలుడిచేత పిల్లర్ గుంతలు తీయిస్తుం డగా బుధవారం ఆపరేషన్ ముస్కాన్ టీం 11 ఇన్చార్జి, ఎస్ ఐ బనావత్ శ్రీనివాస్ ముస్కాన్ టీం సభ్యులతో కలిసి బాల కార్మికుడిని పని నుండి విముక్తి కలిగించారు. పనిలో పెట్టుకున్న ధనావత్ బాలు పై చట్టరీత్య చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేశామని రూరల్ ఎస్ఐ లక్ష్మయ్యతెలిపారు. ఎవరైనా బాల కార్మికులను ఎటువంటి పనిలో పెట్టుకు న్న వారిపై చట్టరీత్య చర్య తీసుకొంటామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం.ప్రసాద్ మిర్యాలగూడ వన్ టౌన్ కానిస్టేబుల్ ఎం సైదులు,టూ టౌన్ కానిస్టే బుల్ సిహెచ్.సైదులు మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ కు చెందిన డబ్ల్యూ పిసి ఎం నీలా కార్మిక శాఖకు చెందిన జూనియర్ అసిస్టెంట్ ఆర్.పాషా, డిసిపియు డిపార్మెంట్ కు చెందిన రాము, ఆశ్రిత ఎన్జీవో సంస్థకు చెందిన జి కవితలున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలి.

**-యంపిడిఓ రమేష్ దిన్ దయాళ్**



**మునగాల జూలై 02 (ప్రజా జ్యోతి):-** అర్హులైన లబ్ధిదారులందరు సంక్షేమ పథకాలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని యం పి డి ఓ రమేష్ దిన్ దయాళ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కలకోవ గ్రామం లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకంను ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరారు. మండల అభివృద్ధి కార్యాలయం లో ఒక ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్య వంతంగా అధికారులు పనిచేయడం జరుగుతుందని చెప్పారు.గృహ జ్యోతి, ఉచితగ్యాస్ సిలెండర్ కు, దరఖాస్తు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారికి రెండవ ధప అవకాశం ప్రభుత్వమే కల్పిస్తున్నదని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తు దారులు ఇప్పటికీ ఏమైనా పథకం అందకపోతే తిరిగి మండల అభివృధి కార్యాలయం లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్ సారధి, కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాము, గంట భిక్షపతి, గడ్డం ఉదయ్ ,పాక ఉపేందర్, కుందమల్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, సిరపంగి రాధ, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.